


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024



### యుద్ధప్రాతిపదికన పాలేరు పాత కాలువ

# గండి పూడ్చివేత

**మంత్రి పొంగులేటి చొరవతో తాత్కాలిక మరమ్మత్తులు పూర్తి**

**20వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు**

**క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడి**

**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**







**కూసుమంచి సెప్టెంబర్19 ప్రజా జ్యోతి**

పదిహేను రోజుల్లోపే పాలేరు పాత కాలువ మరమ్మత్తులను తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు. ఈ నెల 1వ తేదీన కురిసిన భారీ వర్షాలకు పాలేరు పాత కాలువకు గండి పడింది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి వెంటనే ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేసి తాత్కాలిక మరమ్మత్తులకు ఆదేశించటమే కాకుండా ఎప్పటికప్పుడు పనులను స్వయంగా పర్యవేక్షించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయించి 20వేల ఎకరాల ఆయకట్టు పంటలకు నీరు అందేలా మంత్రి చర్యలు చేపట్టారు. రెండు వారాల్లోపే గండి పూడ్చివేసి పంటలకు సాగునీటిని విడుదల చేయటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ప్రత్యేక చొరవ చూపిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.



# రాష్ట్రా అభివృద్ధికి సహకరించండి

## వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:**

ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం అయ్యారు. మొదటగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తో తన కార్యాలయంలో సమావేశమై భద్రాద్రి – కొత్తగూడెం జిల్లాలో నూతన గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్, కొత్తగూడెం లో ఎయిర్‌పోర్టుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.అనంతరం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో ఆయన సమావేశం అయ్యారు. తెలంగాణలో నూతన కోకోనట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా కేంద్రమంత్రిని కోరారు. ఆయిల్ ఫామ్ మీద 28% దిగుమతి సుంకం విధించి, దేశీయంగా ఆయిల్ ఫామ్ సాగును - మిగతా3లో

# బాణాపురం హైస్కూల్లో మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన ఎంపీఓ వాల్మీకి కిషోర్.







## కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు.

## క్రీడలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయి.

## తాసిల్దార్ సునీత ఎలిజిబెత్.

ముదిగొండ సెప్టెంబర్19(ప్రజా జ్యోతి) :క్రీడలు మానసిక శారీరిక ఉల్లాసాన్నిస్తూ,ఐకమత్యాన్ని పెంపొందిస్తున్నాయని తాసిల్దార్ కె సునీత ఎలిజిబెత్ అన్నారు.మండలపరిధిలో జడ్పీహెచ్ఎస్ బాణాపురం యందు రెండు రోజులపాటు జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) బాలికల మండల స్థాయి క్రీడలు కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ పోటీలను గురువారం ఆమె లాంఛనీయంగా ప్రారంభించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు.అనంతరం నటరాజు నృత్య కళానికేతన్ నిర్వాహకులు మాధవరావు శిష్యులు హర్షిత రెడ్డి,దివ్యశ్రీ నృత్య ప్రదర్శనతో అలరించారు.నృత్య ప్రదర్శన చిన్నారులకు మెమొంటో,ప్రశంసపత్రాలను హైస్కూల్ హెచ్ఎం ఇ వెంకట్రామిరెడ్డి అందజేశారు.ఈక్రీడా పోటీలు శుక్రవారంతో ముగియనున్నాయని హెచ్ఎం తెలిపారు.క్రీడా పోటీల్లో విజేతలుగా గెలిచిన వారికి బహుమతులు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ శ్రీధర్ స్వామి,ఎంపీఓ వాల్మీకి కిషోర్,ఎంఈఓ శ్యాంసన్, నోడల్ అధికారి డి రమణయ్య,హైస్కూల్ హెచ్ఎం ఇవి రామిరెడ్డి,క్రీడా కార్యదర్శి వై రామారావు, మండల క్రీడల పరిశీలకులు పివి రమణ, క్రీడల కన్వీనర్ వి శ్రీనివాస్.పాఠశాల ఉపాధ్యాయ బృందం,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సామ్,మామ్ పిల్లలపై పర్యవేక్షణ పెంచాలి.



## ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి

కల్లూరు సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి) :అంగన్వాడి కేంద్రాల పరిధిలో గుర్తించిన సామ్,మామ్ పిల్లల పై సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పర్యవేక్షణ పెంచాలని సిడిపిఓ నిర్మల జ్యోతి అన్నారు.మాస్టర్ ట్రైని సిడిపిఓ కనకదుర్గ ఆధ్వర్యంలో కల్లూరు గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నిర్మలా జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఎత్తుకు తగ్గ బరువులేని పిల్లలను గుర్తించి శామ్, మామ్ పిల్లలుగా పరిగణిస్తామని పిల్లల ఆరోగ్యము సాధారణ స్థితికి వచ్చేవరకు ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహిస్తామన్నారు. ఖమ్మం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కొమ్మినేని బాబు,వరంగల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మహేష్ మాట్లాడుతూ సామ్,మామ్ పిల్లలకు ప్రభుత్వ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహా మేరకు అవసరమైన మందులు,అదనపు ఆహారం అందిస్తామని, అవసరమైతే న్యూట్రిషన్ రీహబిటేషన్ సెంటర్స్,ఎన్ ఆర్ సి కి పంపించి అక్కడ పూర్తిస్థాయి పర్యవేక్షణ నిర్వహిస్తామన్నారు.ఏ సిడిపివోలు రత్తమ్మ, మెహరున్నిసా బేగం,మహబూబ్ అలీ ఐదు మండలాల ఐసిడిఎస్ సూపర్వైజర్లు, వైద్య ఆరోగ్యశాఖ నుంచి ఐదు మండలాల పీహెచ్సీల హెల్త్ సూపర్వైజర్లు,సత్తుపల్లి ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రసాదు, కల్లూరు ప్రాజెక్టు కోఆర్డినేటర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి చేతులు గట్టి మేలు చేశాయి..ఎంఎల్ఏ మట్టా.

## వరద బాధితులకు అండగా విశ్వశాంతి చిన్నారులు.

సత్తుపల్లి సెప్టెంబర్19 ప్రజా జ్యోతి. : సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మన ఖమ్మం ...మన సాయం అనే పిలుపుతో పట్టణంలోని విశ్వశాంతి పాఠశాల చిన్నారులు స్పందించి 15 సంచుల బియ్యం,5వేల నగదు ను గురువారం ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరదలు కారణంగా ఎన్నో కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ఇండ్లు, నగదు, సర్వస్వం కోల్పోయిన వారికి చిన్నారుల సహాయం గట్టి మేలు చేసిందని అన్నారు. చిన్నప్పటినుండే సేవాగుణం అలవాటు చేసుకోవడం మంచిదని, ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన చిన్నారుల తల్లిదండ్రులకు, పాఠశాల



యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, చిన్నారులకు అభినందనలు తెలిపారు.

# వరద బాధితులకు అండగా బైబిల్ మిషన్ చర్చ్.



## బాధితులకు బియ్యం, బట్టలు పంపిణీ చేసిన వరప్రసాద్ దేవమణి దంపతులు.

సత్తుపల్లి సెప్టెంబర్19 ప్రజా జ్యోతి.:ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం లోని కాలువ వొడ్డును ఆనుకొని ఉన్న జలగం నగర్ ప్రజలు సర్వం కోల్పోవడంతో గమనించిన, సత్తుపల్లి బైబిల్ మిషన్ చర్చ్ పాస్టర్ బేతంపూడి వరప్రసాద్, దేవమణి దంపతులు బాధితులకు 5 క్వింటాళ్ల సోనా మసూర బియ్యం, 100 టీ షర్ట్ లు,200 ప్యాంట్లు, 200 చీరలు, 100 దుప్పట్లు, 50 లుంగీలు, 100 టవల్లు, చిన్నారులకు రెడీమేడ్ బట్టలు 160 జతలు బట్టలను, బేతంపూడి రాకడ ఏసురత్నం అయ్యగారి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, కర్మేలు షాలోను సొగసు హిమాలయ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గురువారం బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ ప్రకృతి విలయానికి సర్వం కోల్పోయిన వారికి ఈ కొంత సహాయం చేయటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి చార్లెస్ బెన్ని, దేవదాస్, నిరీక్షణ రావు, జాన్ సాల్ మన్,రోజా దయాకర్ రెడ్డి, మేరీ రత్నం,దానమ్మ,జీవన్,వెంట్ సంఘ పెద్దలు దాసు, వెంకటేశ్వరరావు, మహిమ రాజు, జగదీష్ పాల్ రాజ్, ఏసమ్మ, విజయ కుమారి, మహిమ జ్యోతి, ఆశీర్వాదమ్మ తదితరులు ఉన్నారు.

# లడ్డూను కైవసం చేసుకున్న సురేంద్ర మనియార్.

కారేపల్లి,సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రం కారేపల్లి బొడ్రాయి సెంటర్లో గల గణనాథుని లడ్డుని సురేందర్ మనియార్ వందన దంపతులు కైవసం చేసుకున్నారు.గణపతి నవరాత్రుల సందర్భంగా నిత్య పూజలు అందుకున్న గణేశుడు లడ్డుని ఉత్సవ కమిటీ వారు బుధవారం రాత్రి వేలంపాట నిర్వహించారు.ఈ వేలంలో రూ. 8016లకు జిల్లా కాంగ్రెస్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనీయార్ దక్కించుకున్నారు.ఈ లడ్డు వేలం హోరాహోరీగా జరగగా చివరకు మనీయార్ ను వరించింది.ఈ సందర్భంగా మానియార్ మాట్లాడుతూ నిత్య పూజలందుకున్న మహిమగల గణనాథుని లడ్డు ప్రసాదాన్ని వేలం ద్వారా దక్కించుకోవడం సంతోషంగా ఉందని,ఆ గణనాథుని ఆశీస్సులు మండల ప్రజలపై



ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో మాజీ ఎమ్మెల్యే విస్తృత పర్యటన.



## పలు బాధిత కుటుంబాల పరామర్శ.

కారేపల్లి,సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి::సింగరేణి మండలంలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం విస్తృతంగా పర్యటించారు.మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన మాజీ ఆత్మ కమిటీ చైర్మన్, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ ఇటివల అనారోగ్యంతో హైదరాబాద్లో చికిత్స తీసుకొని తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సత్యనారాయణ ను పరామర్శించి,ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.అనంతరం గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన మండల ప్రజాజ్యోతి విలేకరి తేళ్ల శ్రీనివాస్ రావు తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో చికిత్స పొందుతుండడంతో వారి ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిపై శ్రీనివాసరావుతో ముచ్చటించారు.తదుపరి వెంకటియా తండాలో గుగులోత్ బిచ్చ నాయక్ దశదిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు. ఈకార్యక్ర మంలో మాజి వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,నాయకులు అజ్మీ ర వీరన్న,జూపల్లి రాము,కృష్ణ, పిఏ.లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నా రు.

# నా ఇష్ట పూర్తిగానే భూమి బహుమానంగా ఇచ్చాను.

## ఆలోత్ జీజా.



కారేపల్లి,సెప్టెంబర్19, ప్రజా జ్యోతి:ఏళ్ల తరబడి నా బాగో గులు చూసుకుంటున్నం దుకుగాను చిన్న కుమారుడైన ఆ లోత్ మోహన్ కు నా ఇష్ట పూర్తి గానే భూమిని ఇచ్చానని ఆలోతు జీజా పేర్కొన్నారు. గు రువారం కారేపల్లిలో ఆలోతు జీజా కుమారుడు మోహన్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మండల పరిధిలోని పేరుపల్లి రెవెన్యూ గ్రామంలోని 56/ఉ/2 సర్వే నంబర్ పై నా భర్త బాలుకు ఐదు ఎకరాల భూమి ఉందన్నారు.నా భర్త మరణించిన తరువాత 5 ఎకరాల భూమి నా పేరుతో పట్టా అయిందన్నారు.ఈ క్రమంలో వృద్ధాప్య స్థితిలో నా బాగోగులు చూసుకుంటున్న చిన్న కుమారుడు ఆలోత్ మోహన్ కు నా ఇష్టపూర్తిగానే బహుమానంగా నాలుగు ఎకరాల భూమిని ఇచ్చానన్నారు.ఈ సమావేశంలో మోహన్ మాట్లాడుతూ ఇద్దరు అన్నలలో ఒకరికి ఒక ఎకరం భూమి మరొకరికి సింగరేణి ఉద్యోగం ఉందని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నా బాధను చూడలేక తల్లి జీజా 4 ఎకరాల భూమిని బహుమానంగా ఇచ్చిందన్నారు.ఈ భూమిని చట్టబద్ధంగానే రిజిస్ట్రేషన్ చేయించుకున్నాననీ అన్నారు.అనవసరంగా కుటుంబ సభ్యులు ఇబ్బం దులకు గురి చేస్తున్నారని మొదటినుంచి ఉన్న ఆస్తులన్నీ పెద్దమ నుషుల సమక్షంలో పంచుకునేందుకు సోదరులు అంగీకరిస్తే సిద్ధం గా ఉన్నానన్నారు.

# తల్లాడ ఈదుళ్లచెరువులో కొలతలను ప్రారంభించిన హైడ్రా ఆధికారులు..







తల్లాడ, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్): లిఖమ్మంజిల్లా తల్లాడలో ఉన్న ఈదుళ్ల చెరువులో హైడ్రా జిల్లా ఉన్నతాధికారులు గురువారం కొలతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి ధర్మారావు ఆధ్వర్యంలో కొలతలను ప్రారంభించారు. చెరువు ఆక్రమణలో ఉందనే ఫిర్యాదులు అందటంతో అధికారులు పరిశీలించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా చెరువు పక్కన ఉన్న వాటిని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా అధికారి ఈ చెరువు గురించి మండల అధికారులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. చెరువు చుట్టుపక్కల నీరు ఉండటంతో కొలతలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. చెరువు చుట్టూ సరిహద్దు రాళ్లు కనపడాలంటే సమయం పట్టి అవకాశం ఉందని అధికారి తెలిపారు. ఆయన వెంట మండల సర్వేయర్ భరత్, ఆర్ ఐ భాస్కర్, ఎన్ఎస్పి ఏఈ శ్రీనివాసరావు, ఐబీ డీఈ శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు. అకస్మాత్తుగా హైడ్రాధికారులు తల్లాడకు రావడంతో చెరువు చుట్టుపక్కల వారిలో టెన్షన్ ప్రారంభమైంది.

# సిపిఎం టిడిపి ఆధ్వర్యంలో... రైతుల ఆందోళన





కల్లూరు సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి) : కల్లూరు జలవనరుల శాఖ డివిజన్ పరిధిలో వానాకాలం సీజన్లో సాగుచేసిన వరి రైతులకు తక్షణమే సాగునీరు అందించి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం జలవనరుల శాఖ,ఆర్డిఓ కార్యాలయాల ముందు టిడిపి,సిపిఎం ఆధ్వర్యంలో పలువు రైతులు ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు తాత భాస్కరరావు,టిడిపి జిల్లా నాయకులు కాకర్ల రంగారావు,జాస్తి శ్రీనివాసరావులు మాట్లాడుతూ సాగర కాలువ ఎగువ గండ్లు పడటంతో గత 20 రోజుల నుంచి నీరు అందక పొట్ట దశలో ఉన్న వరి పైరు ఎండిపోయే దశకు చేరుకుందన్నారు.గండ్లు పూడ్చివేతలో ప్రభుత్వం అలసత్వంతో వరి పైరుకు కాలువల ద్వారా నీరు అందని పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది వర్షాభావ పరిస్థితి,ఈ ఏడాది సాగర్ జలాలు అందక కాలువలపై పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికను పూడ్చివేయటంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మరో కారణమని వారు పేర్కొన్నారు.సాగునీటి ఎద్దడి ఏర్పడి పంట చేతికి వచ్చే సమయంలో వరి పైరు ఎండిపోతుందని వారు వివరించారు.ఇప్పటికే రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఇప్పటికే కాల్వలపై పడిన గండ్లు పూడ్చివేతలో తీవ్రమైన జాప్యం ఏర్పడుతుందని వారు విమర్శించారు.ఒకవైపు తుఫాన్ తో వరి పొలాలు నష్టపోగా,మరోవైపు కండ్లు పూర్చివేతలో జాప్యం ఫలితంగా సాగునీటి ఎద్దడి ఏర్పడి పంట నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే మధిర బ్రాంచ్ కాల్వ పరిధిలో పలు గ్రామాల్లో వరి పైరు ఎండిపోతుందని చెప్పారు.తక్షణమే సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని టిడిపి సిపిఎం రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక జలవనరుల శాఖ కల్లూరు డివిజన్, ఆర్డీవో కార్యాలయాల వద్ద రైతులు బైఠాయించి ఒక గంట పైగా తమ ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా జలవనరుల శాఖ ఈఈ లక్ష్మీనారాయణ,ఆర్డీవో కార్యాలయంలో డీఏవో రమేష్ లకు వినతి పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు రైతులు పోట్రు శ్రీనివాసరావు,కట్టా గోపాలరావు,రావి సూర్యనారాయణ, మండేపూడి బసవయ్య,బీరవల్లి పుల్లయ్య,గోసు కృష్ణ,రమణయ్య తది తరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు భ్రమలు కల్పిస్తున్న పాలకులు.

హామీల అమలుకు పోరాటాలు. సీపీఐ(ఎం).:కారేపల్లి, సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి : అధికారం కోసం ఇచ్చిన హామీల అమలులో కేంద్ర రాష్ట్ర పాలకులు భ్రమలు కల్పిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి శాఖ ల మహాసభలు గురువారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో తలారి దేవప్రకాశ్ అధ్యక్షతన జరిగాయి. ఈసభలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయక ప్రజల తీరస్కరణకు గురైందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలుకు కొర్రీలు పెడుతూ లబ్ధిదారులను తగ్గించే ఎత్తుగడ వేస్తుందని విమర్శించారు. మండల కార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో తాత్సర్యం చేస్తే బీఆర్ఎస్ కుపట్టిన గతే




కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. అనంతరం కారేపల్లి 1,2 కార్యదర్శులుగా అన్నావరపు కృష్ణ, కేలోత్ రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కే.ఉమావతి, ముండ్ల ఏకాంబరం, ముక్కాసీతారాములు, పాసిన్ని నాగేశ్వరరావు, కరకపల్లి రాయమల్లు, ఎస్‌కె.బందేలి, వై.రాధ, నాగమణి, ఇల్లంగి పిచ్చయ్య, తుపాకుల దర్గులు, శనగ రాంబాబు, కే.రవి, ఎస్.నాగేశ్వరరావు, అరెల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం నీళ్లు అడిగితే అరెస్ట్ లా...!

## రైతు సంఘం నాయకులను అరెస్టును ఖండించిన తెలంగాణ రైతు సంఘం.

కూసుమంచి సెప్టెంబర్19 ప్రజా జ్యోతి : ఈ నెలలో ఒకటి తేదీన వచ్చిన భారీ వర్షాలకు, వరదలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ కు పడిన గండి ప్రాంతాన్ని, పాలేరు జలాశయానికి ఉన్న చిన్న ,పెద్ద కాలువ గండి పాంత్రాన్ని, జరుగుతున్న మరమ్మత పనులను బుధవారం పరిశీలించి, జిల్లాలో రైతుల పంటలు ఎండుతున్నాయని నీళ్లు అడిగినందుకు , తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులను బొంతు రాంబాబు, మాదినేని రమేష్ ను రాష్ట్ర ప్రభుత్వం గురువారం అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు యడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బిక్కసాని గంగాధర్, తోటకూరి రాజు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రధాన కాలువకు గండి పడిన ప్రాంతాన్ని, పాలేరు చిన్న, పెద్ద కాలువలకు పడిన గండ్లను త్వరగా




పూడ్చి వ్యవసాయానికి నీళ్లు అందించాలని, ఇప్పటికే 20 రోజుల నుండి పంటలు ఎండి బిళ్లు మారుతున్నాయని, తక్షణమే మనమత్తును త్వరగా పూర్తిచేసి వ్యవసాయానికి నీళ్లు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని, పంటలను కాపాడాలని కోరిన తెలంగాణ రైతు సంఘం నాయకులను జిల్లా నాయకులను అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆదేర్ల శంకర్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.

కారేపల్లి సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రం కారేపల్లి కి చెందిన ఆదర్ల శంకర్ రవీంద్ర భారతి కళా స్టేడియం హైదరాబాదులో న్యూ లైఫ్ థియలాజికల్ యూనివర్సిటీ వారు మదర్ తెరిసా గోల్డ్ మెడల్ అవార్డును ప్రధానం చేయగా ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం ఆదర్ల శంకరకు షాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను 24 సంవత్సరాలుగా చేసినటువంటి సామాజిక సేవ కళారూపాల ద్వారా పాటలను రచించడం తనకు వెన్నతో పెట్టిన విద్యని పాట పాడాలంటే వెంటనే రచించి పాడగలిగే నైపుణ్యత కలిగినటువంటి ఈ శంకర్కు 24 సంవత్సరాల తరువాత గోల్డ్ మెడల్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఇలాగే తను మునుముందు ఇంక అవార్డులు గెలుచుకోవాలని, అలాగే దీనితోపాటు తనకి ఇంకా బాధ్యత పెరిగిందని సామాజిక సేవలో ముందుండి ప్రజలను చైతన్యం చేస్తూ తను ముందుకు సాగాలని ఆ దేవుని ప్రార్థిస్తు తనకు మంచి ఆరోగ్యము సమస్తము శంకర్ కు ఆ



దేవుడు కల్పించాలని ఆశీర్వదించాడు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు అజ్మీర వీరన్న, జూపల్లి రాము, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాగర్కాలువపనులుపూర్తిచేయండి..రైతులకునీరుఅందించండి...

### ఎంఎల్ఏ మట్టా...

### కలెక్టర్ ని కలిసిన ఎమ్మెల్యే.



సత్తుపల్లి సెప్టెంబర్19 ప్రజా జ్యోతి.:గతంలో కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలోని నాగార్జున సాగర్ కాలువకు గండ్లు పడటంతో, నీరులేక రైతులు వేసుకున్న పంటలు, పొలాలు ఎండిపోయే స్థితిలో ఉన్నాయని, తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను కలిశారు. ఈ సందర్భంగా కాలవ పనులను సత్వరం పూర్తి చేపించి, రైతులకు నీరందించాలని లేకుంటే నియోజకవర్గం లోని రైతులు పంట పండక, ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది, కాబట్టి త్వరగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో బ్లాస్టింగ్ సమయాలలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కూలే దశకు ఇల్లు చేరుకున్నాయని, భయబ్రాంతులతో జీవితాలు గడుపుతున్నారని కచ్చితంగా ఒక్కసారి పర్యటించి వారి బాధ నుండి విముక్తి చూపాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కూడా మంజూరు చేయాలి అన్నారు.

# కలెక్టర్ కు చెక్ ను అందజేసిన దయాకర్ రెడ్డి



ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో వరద బాధితుల సహాయర్థం వివిధ వర్గాల వ్యక్తులు విరాళంగా ఇచ్చిన చెక్కులు రూ. 2లక్షల 25వేల మొత్తాన్ని గురువారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు అందజేశారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో మౌళిక సదుపాయాలు కల్పించాలి



కూసుమంచి సెప్టెంబర్19 ప్రజా జ్యోతి : నూతనంగా కూసుమంచి మండల కేంద్రానికి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటికొరకు వాటర్ ప్లాంట్ నిర్మించాలని కోరారు.పాత హైస్కూల్ బిల్డింగ్ లో నూతన కాలేజీ బిల్డింగ్ నిర్మించాలని,కాలేజీకి అనుబంధంగా విద్యార్థిని విద్యార్థుల కు హాస్టల్ వసతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. పార్ట్ టైం, డిప్యూటేషన్ లెక్చరర్లు కాకుండా ,ఫుల్ టైం ఉండే పర్మినెంట్ లెక్చరర్ల ను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు,అసెంబ్లీ ఇన్చార్జి బి.ఉపేందర్, నాయకులు శ్రీకాంత్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలా ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి



### అదనపు ఎంపీడీఓ వివిఎస్ శాస్త్రీ

బోనకల్,సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:నూతనంగా రూపొందించిన గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాకు రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులకు సహకారం అందించాలని మండల అదనపు ఎంపీడీఓ వ్యాకరణం వెంకట సుబ్రమణ్య శాస్త్రీ అన్నారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నూతన గ్రామీణ ఓటర్ల జాబితా విడుదలపై వివిధ పార్టీల ప్రతినిధులతో అదనపు ఎంపీడీఓ బుధవారం సమావేశం నిర్వహించారు. రాజకీయా పార్టీల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, దీని ప్రకారంగా ఈ నెల 13న వార్డులవారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించామన్నారు. ఇందులో అభ్యంతరాలు,కొత్త ఓటర్ల నమోదు దరఖాస్తులను ఈ నెల 21 లోపు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు లిఖితపూర్వకంగా సమర్పించాలని,26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి 28న తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు.ఒక కుటుంబంలో ఉన్న సభ్యులందరికి ఒకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుంచీ గాలి దుర్గారావు, చేబ్రోలు వేంకటేశ్వర్లు,టీడీపీ నుంచి రావుట్ల సత్యనారాయణ,మైనేని రవి,సీపీఐ నుంచి యంగల ఆనందరావు,తూము రోషన్,ఆకెన పవన్, వైఎస్సార్ సీపీ నుంచీ షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగ్స్ నోట్ పుస్తకాల పంపిణి



బోనకల్, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతీ:మండల పరిధిలో పలు గ్రామాల్లో గురువారం గ్రేస్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో గ్రేస్ సంస్థ నిర్వాహకులు ఎర్నెస్ట్ పాల్ నేతృత్వంలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న, పేద విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.గతంలో గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో ఎర్నెస్ట్ పాల్ పలు గ్రామాల్లోని త్రాగునీటి కొరకు బోర్లు వేయించడం జరిగింది.పలు సేవా కార్యక్రమాల్లో నిర్వహిస్తున్న గ్రేస్ సొసైటీకి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గొల్లగూడెం వాగులో అక్రమంగా ఇసుక దందా..

## ముడుపులు తీసుకొని వదిలేస్తున్న అధికారులు.. ?



తల్లాడ, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఉన్న కట్టలేరు వాగులో ఇసుక దందా భారీగా కొనసాగుతుంది. వాగులో ఉన్న ఇసుకను ట్రాక్టర్ల ద్వారా రేయింబవళ్ళు తరలిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వాగులో భారీగా ఇసుక రావటంతో ఇదే అదునుగా భావించిన కొంతమంది ఆ ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లి సొమ్ము తీసుకుంటున్నారు. ఈ ట్రాక్టర్లలో పలువురు అధికారుల అండదండలతోనే కొనసాగుతుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్ల యజమానుల దగ్గర ముడుపులు తీసుకొని చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గురువారం ఉదయం కూడా ట్రాక్టర్లు ఇసుకను తరలించారని ప్రజలు తెలుపుతున్నారు. ప్రభుత్వ ఆదాయం భారీగా కొంతమంది వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నాప్పటికీ మండల అధికారులు, పోలీసు అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆ వాగులో ఉన్న ఇసుకను భారీగా తరలిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఈ చెరువుపై ఇసుక అక్రమంగా తరలకుండా పటిష్టమైన బందోబస్తు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ప్రజలు తెలుపుతున్నారు.

# క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

**ఎస్సై కడగండ్ల మధుబాబు**

**విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి**

**నోడల్ అధికారి దామాలా పుల్లయ్య**





బోనకల్,సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి: క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్సై కడగండ్ల మధుబాబు బోనకల్ మండల విద్యాశాఖ నోడల్ అధికారి దామాలా పుల్లయ్య అన్నారు.చైల్డ్,రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల మండల స్థాయి క్రీడాలను స్థానిక చిరునోముల హైస్కూల్ నందు ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మధుబాబు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడా శిక్షణ ఎంతో అవసరమని ఈ క్రీడలలో నిరంతరం సాధన చేస్తున్నట్లయితే పిల్లలు శారీరకంగా బలవంతులుగా తయారయ్యి దాని ద్వారా మానసిక అభివృద్ధి చెందుతారని,తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలలో ముందుండే అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా బాలబాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. నోడల్ అధికారి దామాల పుల్ల య్య మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలో బోధనతోపాటు ప్రతిరోజు క్రీడల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి బాల బాలికలకు వేర్వేరుగా క్రీడా నైపుణ్యాలు నేర్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల స్థాయి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎఫర్ట్ సంస్థను అభినందించారు. ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ తమ సంస్థ బోనకల్ మండలంలో అన్ని గ్రామాలలో బాలల హక్కుల కొరకు కృషి చేస్తుందని దానిలో భాగంగానే పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి కోసం ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం వరుసగా ఇది మూడవ సంవత్సరము అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు బాలికలకు, రెండవ రోజు బాలురకు కబడ్డీ, ఖో ఖో ,వాలీబాల్, షాట్ పుట్, లాంగ్ జంప్ పోటీలు జూనియర్,సీనియర్ విభాగాల వారీగా నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటుగా ప్రతి ఒక్కరికి మెడల్స్ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు,సంస్థ సిబ్బంది కమ్యూనిటీ ఆర్గనైజర్లు,సెంటర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# మిస్ట్ కళాశాలలో డ్రోన్ సాంకేతికతపై శిక్షణ.



సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 19: (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని కొత్తూరు గ్రామం మదర్ తెరెసా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ ఈ.సీ.ఈ విద్యార్థులకు గురువారం డ్రోన్ సాంకేతికతపై శిక్షణ ఏర్పాటు చేశారు. టి ముత్తుకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రోన్ రూపకల్పన, దానిలోని అంతరంగిక భాగాలైన ఎలక్ట్రానిక్ స్పీడ్ కంట్రోలర్లు, ఫ్లైట్ కంట్రోలర్, జిపిఎస్ మాడ్యూల్స్, బ్యాటరీ మెయింటైనర్, రిసీవర్, కెమెరాలు, వేగాన్ని కొలిచే ఆక్సిలెరో మీటర్, ఎత్తును కొలిచే అల్టి మీటర్లు ఒకదానికొకటి ఎలా అనుసంధానం చేస్తే పనిచేస్తాయి వివరించారు. రాబోవు కాలంలో డ్రోన్లు మనిషి జీవితంలో ఒక భాగం అవుతాయని వ్యవసాయ రంగంలో, ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు మనిషికి నిత్యవసర సరుకులు అందించడంలో డ్రోన్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయని తెలిపారు. అందువల్ల ఇంజనీరింగ్ లో ఈ.సీ.ఈ పూర్తి చేసి డ్రోన్ తయారీ కంపెనీలో చేరిన విద్యార్థులకు మంచి వేతనంతో కూడిన కొలువులు దొరుకుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ , ఇంజనీరింగ్ డీన్ జాకీర్ హుస్సేన్, ఐ.క్యు.ఏ.సి కోఆర్డినేటర్ డా" ఎం.వి.రామచంద్రరావు, ఈ.సీ.ఈ విభాగం ఇంచార్జ్ డా "జి.ఉదయ్ కిరణ్, వివిధ శాఖల ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

**.ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికలపై జరిగిన రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీధర్ స్వామి.**

## పంచాయతీ ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం.




ముదిగొండ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి) : మండల కేంద్రమైన ముదిగొండ ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికలపై గురువారం వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ శ్రీధర్ స్వామి మాట్లాడుతూ పంచాయతీ ఓటర్స్ జాబితాపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే చెప్పాలన్నారు. త్వరలో జరిగే పంచాయతీ ఎన్నికలకు రాజకీయ పార్టీల వారు సహకరించాలన్నారు.ఈసమావేశంలో సిపిఐ(ఎం) మండల నాయకులు మంకెన దామోదర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,బిఆర్ఎస్ మండల నాయకులు బంక మల్లయ్య,టిడిపి మండల అధ్యక్షులు కనపర్తి వీరబాబు,బిఎస్పీ మండల నాయకులు బంక వీరభద్రం మహారాజు. కాంగ్రెస్ నాయకులు పసుపులేటి దేవేంద్రం ఎంపీఓ వాల్మీకి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# 3 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ఇందిరా డెయిరీ కార్యాచరణ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఇందిరా డెయిరీ సభ్యులకు పాడి గేదెల కొనుగోలుకు కార్పొరేషన్ ల ద్వారా రుణ సదుపాయం**

**ఇందిరా డెయిరీ గ్రౌండింగ్ కు వేగంగా కార్యాచరణ.. కలెక్టర్**





ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:3 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ఇందిరా డెయిరీ కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా డెయిరీ పై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ విజయవంతంగా నిర్వహణకు గాను పాల ఉత్పత్తి, పాల సేకరణ, మార్కెటింగ్ కి రవాణా కి పకడ్బందీ ప్రణాళిక చేయాలన్నారు. ఇదివరకే డెయిరీ లకు పాల సరఫరా చేస్తున్న వారికి, గేదెల పెంపకంలో అవగాహన ఉన్నవారికి, గేదెల షెడ్డు, పశు గ్రాసం లభ్యత ఉన్నవారికి మరో యూనిట్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలో 8 నుండి 10 పాల సేకరణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, కేంద్ర ఏర్పాటుకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాల సేకరణ తర్వాత చిల్లింగ్ యూనిట్ కు తరలింపుకు కార్యాచరణ చేయాలన్నారు. 4 నుండి 5 వేల లీటర్ల పాల చిల్లింగ్ సామర్థ్యం గల చిల్లింగ్ యూనిట్ కి భవన గుర్తింపు చేసినట్లు, అట్టి భవనంలో చిల్లింగ్ యూనిట్ కై రెన్నోవేషన్ పనులు చేయాలన్నారు. వాహనాలు వచ్చి వెళ్ళేట్లు రోడ్ల నిర్మాణం చేయాలన్నారు. ఇందిరా డెయిరీ లో సభ్యత్వం కలిగిన 40 వేల మంది సభ్యులకు ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల వారిగా విభజన చేసి, ఆయా వర్గాల కార్పొరేషన్ల ద్వారా పాడి యూనిట్ల కొనుగోలుకు రుణ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. పాడి గేదెల యూనిట్ల ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాల చెక్ లిస్ట్ రూపొందించి, గ్రౌండింగ్ కు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. లబ్ధిదారులకు ఇదివరకే షెడ్డు, పశు గ్రాసానికి భూమి ఉన్నవారైతే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అధికారులు సమన్వయంతో కార్యాచరణ చేసి, డెయిరీ సక్సెస్ కి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, విజయ డెయిరీ ఉప సంచాలకులు మురళీమోహన్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలి

ఖమ్మం, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి: ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఖాళీగా ఉన్న పలు పోస్టులను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామ కానికి అర్హులైన అభ్యర్థులు ఈ నెల 30 తేదీ లోపు ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ పోస్టుల్లో ల్యాబ్ అటెండెంట్స్-15, స్టోర్ కీపర్/డాటా ఎంట్రీ ఆపరేట ర్/స్టెనో/ టైపిస్ట్/రికార్డ్ క్లర్క్/రికార్డ్ అసిస్టెంట్-7, రేడియోగ్రఫీ టెక్నీషియం (ఆర్టి)-3, రేడియోగ్రఫీ టెక్నీషియన్(ఇసిజి)-2, రేడియోగ్రఫీ టెక్నీషియన్(సిటీ-స్కాన్)-3, అనేస్థీషియా టెక్నీషియన్-4, ధోభీ/ఫ్యా కర్స్-4, ఎలక్ట్రిషియన్-2, ప్లంబర్-1, డ్రైవర్ హెవీ వెహికిల్-1, థియేటర్ అసిస్టెంట్-4, గ్యాస్ ఆపరేటర్-2, వార్డు బాయ్-4, మొత్తం 52 పోస్టులు ఉన్నట్లు ఆయన అన్నారు. విద్యార్హతలు, నియమ నిబంధనలు కళాశాల వెబ్ సైట్ www. gmckh ammam. gov, జిల్లా వెబ్ సైట్ https:khammam.telangana.gov.in నందు పొందుపర్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఈనెల 29 లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోండి

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి: ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఖాళీగా ఉన్న పలు పోస్టులను గౌరవ వేతనం పద్ధతిలో నియామకానికి ఈ నెల 29 సాయంత్రం 4.00 గంటల లోపు ఆన్లైన్/ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ పోస్టుల్లో సీనియర్ రెసిడెంట్లు అనాటమి-2, ఫిజి యాలజీ-2, బయో కెమిస్ట్రీ-2, ఫార్మకాలజీ-2, పాథాలజీ-1, మైక్రోబయాలజీ-2, ఫోరెన్సిక్ మెడిసిన్& టాక్సికాలోజి-2, కమ్యూ నిటీ మెడిసిన్-2, జనరల్ మెడిసిన్-5, పీడియాట్రిక్స్-3, డర్మటా లజీ-2, సైకియాట్రిక్-1, జనరల్ సర్జరీ-7, ఇఎన్ టి-2, ఆప్తమా లజీ-1, గైనకాలజీ-5, అనేస్తేశిలోజి-2, రేడియో డయాగ్నోసిస్-4 మొత్తం 52 పోస్టులు ఉన్నట్లు ఆయన అన్నారు. విద్యార్హతలు, నియమ నిబంధనలు కళాశాల వెబ్ సైట్ www. gmc khammam.gov, జిల్లా వెబ్ సైట్ https:k ham mam.telangana.gov.in నందు పొందుపర్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# సాగర కాలువ గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలి

**ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ని కోరిన మంత్రి తుమ్మల**

**అధికారులు అలసత్వం వీడాలి**

**ఏ ఒక్క రైతుకు నష్టం లేకుండా చూడాలి**

**రెండు రోజుల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలి**

**అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**





ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:సాగర్ ఎడమ కాలువ గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. రాష్ట్రంలో తుఫాను ప్రభావంతో వరదల వల్ల నాగార్జున సాగర్ ఎడమ కాలువ కు గండ్లు పడ్డాయని కాలువమరమ్మత్తు పనులు త్వరగా తన చేపట్టాలని ఆయన కోరారు ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా కు సూచించారు. కాలువ మరమ్మత్తులు పనులు నత్తనడకన సాగుతూ ఉండటంతో మంత్రి తుమ్మల అధికార యంత్రాంగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతాంగం కు నష్టం లేకుండా పంటలు ఎండి పోకుండా ఇరిగేషన్ అధికారులు రెండు రోజుల్లో మరమ్మత్తు పనులు పూర్తి చేసి సాగర్ ఆయకట్టు కు నీరు విడుదల చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలగకూడదని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి వృధాను అరికట్టేందుకు ఎక్కడా కూడా గండ్లు లేకుండా చూడాలన్నారు. కాలువ కట్టలను పటిష్టం చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికార యంత్రాంగం పరివేక్షించాలని సూచించారు. చివరి ఆయకట్టు రైతులకు నిరందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ లక్ష్యం కనుగొనంగా ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.




# ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ లు త్వరగా పూర్తి చేయాలి



ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:సుడా పరిధిలోని గ్రామపంచాయితిల లోని ఎల్ఆర్ఎస్ ల పై సంబంధిత ఎంపీ ఓ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సుడా వైస్ చైర్మన్ మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీ అభిషేక్ అగస్త్య మున్సిపల్ కార్యాలయం లో సమీక్ష నిర్వహించారు.ఎల్ఆర్ఎస్ అప్లికేషన్స్ నీ త్వరితగతిన పరిశీలన చేసి దరఖాస్తు దారులకు ఎల్ఆర్ఎస్ లు అందించాలని తెలిపారు. అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో సుడా సిపిఓ వికాస్, డిటిసిపిఓ ప్రసాద్, ఎసిపి వసుంధర తో పాటు పంచాయతీ రాజ్, రెవెన్యూ, ఇరిగేషన్,టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే సేవ పై సమావేశం



ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:నగర పాలక సంస్థ ఖమ్మం నందు swachhata hi seva -2024 కార్యక్రమంలో భాగంగా ఈరోజు జరిగిన యాక్టివిటీస్ గురించి కమిషనర్ శానిటేషన్ మీటింగ్ తీసుకోవడం జరిగింది. ఇందులో జరగవలసిన యాక్టివిటీస్ గురించి మరియు జరిగిన యాక్టివిటీస్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఏబిసి సెంటర్ కి సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు అక్కడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇందులో అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు

# నేడు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన

ఖమ్మం, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి : నాగార్జున సాగర్ ఎడమ కాలువకు పడిన గండ్లను తక్షణం పూర్తి చేసి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న శుక్రవారం జిల్లా నీటిపారుదల శాఖ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించనున్నట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దోండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరదల కారణంగా ఏర్పడిన గండ్లను పూడ్చడంలో తీవ్ర జాప్యం చేస్తుందని పంటలు ఎండిపోతున్నా పట్టించుకునే స్థితిలో లేదని వారు ఆరోపించారు. పంటలను కాపాడాలని డిమాండ్తో జరుగుతున్న ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని రమేష్, గోవిందరావులు విజ్ఞప్తి చేశారు.

# యూడైస్ పోర్టల్ లో సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు గుడ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పన**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:**

**ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణ**

**యూడైస్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**






ఖమ్మం, సెప్టెంబర్ 19:యూడైస్ పోర్టల్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్)లో విద్యా సంస్థల సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లో యూడైస్ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.పాఠశాలలకు, కళాశాలలకు సంబంధించిన సమాచారం ఆన్ లైన్ లో యుడైస్ లో నమోదు చేసే ప్రక్రియ , తదితర వివరాలను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, ఉన్నత పాఠశాలలు, కళాశాలల సంపూర్ణ సమాచారాన్ని యుడైస్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని కూడా తప్పనిసరిగా అందజేయాలని, సరైన సమాచారం సేకరించాలని అదనపు కలెక్టర్ అన్నారు. యుడైస్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసేందుకు అవసరమైన సమాచారాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అధికారులకు అందజేసి సంపూర్ణంగా సహకరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలోని స్కూల్ బస్సుల డ్రైవర్లందరికీ ట్రాఫిక్ నియమ నిబంధనలు, చిన్నపిల్లలు వాహనంలో ఉన్నప్పుడు పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ప్రైవేటు పాఠశాలల డ్రైవర్లకు హెల్త్ చెకప్ నిర్వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే డ్రైవర్లందరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నాయా లేవో చెక్ చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలల్లో గుడ్, బ్యాడ్ టచ్ లపై టీచర్లు పిల్లలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల మూడవ శనివారం పాఠశాలలో పేరెంట్, టీచర్స్ మీటింగ్ పకడ్బందీగా నిర్వహించాలని, తరగతి గదులలో టీఎల్ఎం ప్రకారం విద్యాబోధన జరగాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మోడల్ పాఠశాలలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు విద్యార్థులకు అవసరమైన మెటీరియల్స్, ఇతర శిక్షణ అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, డి.డి. సోషల్ వెల్ఫేర్ కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఆర్.సి.ఓ.లు, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి, ప్రోగ్రామ్ అధికారి రామకృష్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యునిస్టు బక్కిరెడ్డి

## సీపీఐ రాష్ట్ర నమితి సభ్యులు భాగం హేమంతరావు




చింతకాని, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:బ్రతికినంతకాలం ఎత్తిన ఎర్రజెండా చేతపట్టిన అవులూరి బక్కిరెడ్డి ఆదర్శ కమ్యునిస్టు గా బ్రతికాడని సీపీఐ జాతీయ నమితి నభ్యులు భాగం హేమంతరావు అన్నారు. కోమట్లగూడెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు అవులూరి బక్కిరెడ్డి సంస్మరణ సభ గురువారం శాఖ కార్యాదర్శి వేముల జానకిరామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ నభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ కోమట్లగూడెం అభివృద్ధిలో బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిదన్నారు. నిత్యం ప్రజానమన్యలేఎజెండాగా పనిచేసేవాడన్నారు. పార్టీ కార్యకర్తలు వరైనా ఇబ్బందుల్లో ఉంటే వారిని వెంటబెట్టుకుని నాయకుల వద్దకు తీసుకువచ్చి వారి సమస్యలు పరిష్కరించేవాడన్నారు. బ్రతికినంతకాలం ఎర్రజెండాని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశా డన్నారు. ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిదన్నారు. మాజీ సర్పంచ్ వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకెళ్ళేవాడన్నారు. పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా, మండల కార్యవర్గ నభ్యులుగా పార్టీ ఎదుగుదలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. బక్కిరెడ్డి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అంతకు ముందు బక్కిరెడ్డి స్మారక స్థూపాన్ని జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తో కలిసి ఆవిష్కరించారు.. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్రనమితినభ్యులు జుమ్ముల జితేందర్ రెడ్డి, కొండపర్తి గోవిందరావు, తోటరా మాంజనేయులు, ఏరీరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు జిల్లానమితి నభ్యులు పగిడిపల్లి ఏను, కూచిపుడి రవి, మండల సహాయ కార్యదర్శులు దూసరి గోపాలరావు, జబ్బారి మహేష్, నాయకులు వేముల జానకిరామయ్య, అవులూరి రామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అంబటి వెంకటేశ్వర్లు, మడుపల్లి భాస్కర్, కన్నెబోయిన గోపి, కూరపాటి కిషోర్,బండెల నాగార్జున, లక్కిరెడ్డి బాబుల్ రెడ్డి, సీపీఐ మండల నాయకులు పండి నాగేశ్వరరావు, పండి పుల్లయ్య చాట్ల మురార్జీ, రామిరెడ్డి షేక్ పుల్లా సాహెబ్, షేక్ సైదులు, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, పది మల వెంకటనర్సయ్య బారాన నాయకులు చాట్ల సురేష్, చాట్ల భగవాన్ ప్రజానాట్యమండలి సభ్యులు కన్నెబోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి

చింతకాని, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి: ప్రభుత్వ భూమిని కాపాడాలని నాగులవంచ గ్రామపంచాయతీ 11వ వార్డులో ఉన్న హిందూ ముస్లింల పవిత్ర దర్గా చుట్టూ ఉన్న సిసి రోడ్డుని ఆక్రమించుకొని గది నిర్మించి దర్గా పవిత్రతని దెబ్బతీస్తున్న షేక్ బాషా పై విచారించి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగ పలుకుబడిన ఉపయోగించి ఎస్.కె హుస్సేన్బి బి ఇంటి నుండి వెళ్లే మురికి కాలువపై నిర్మించిన గదిని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. నిర్మాణం నుంచి ప్రశ్నించినందుకు మాపై కక్ష కట్టి అక్రమ కేసులు పెట్టాడని వాటిని ఎత్తివేయాలని తదితర డిమాండ్లతో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఎస్కే ఎస్ కే సొందు సాహెబ్, ఎస్ కే హుస్సేన్, ఎస్ కే నాగుల్ మీరా ఆధ్వర్యంలో 11వ వార్డుకు చెందిన ముస్లింలు తమ పిల్లాపాపలతో ముసలి వాళ్లు మహిళలు తో నాగులవంచ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్న నిర్వహించినారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మా దర్గా పవిత్రతను దెబ్బతీసే చర్యలను భాషా సాహెబ్ చేస్తున్నాడని ప్రభుత్వ సిసి రోడ్డును ఆక్రమించుకొని మా ఇంటి మురికి కాలనీ నీళ్లు పోనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆ ప్రాంతానికి వెళ్లే రాకపోకలకు ఇబ్బందులు జరుగుతున్నాయని దర్గా పక్కన హిందూ, ముస్లింలు చేసుకునే ఉత్సవాలకు ఇబ్బందులు గురవుతున్నాయని, వాటిని తొలగించాలని గ్రామపంచాయతీ మండల ఎంపీడీవో జిల్లా కలెక్టర్లకి, చింతకాని ఎస్ఐకి అనేక మార్లు విన్నవించుకోవడం జరిగిందన్నారు .అక్రమాలు చేసిన షేక్ భాషా సాహెబ్ పై ఏ విధమైన చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ సిసి రోడ్ ఆక్రమించిన దానిపై మాకు రాత పూర్వక హామీ ఇచ్చిన గ్రామపంచాయతీ కార్యదర్శి మండల ఎంపీడీవో ఏ విధమైన చర్యలు తీసుకొని లేదు. వారు భాషా సాహెబ్ పై చర్యలు తీసుకోవడంలో చేసిన జాప్యం వలన మాపై కక్ష పెంచుకొని పోలీసుల ద్వారా అక్రమ కేసుల బనాయించినాడని ఆరోపించారు. పోలీసులు కూడా ఏ విధమైన విచారణ చేయకుండా మాపై అక్రమ కేసులు పెట్టినారన్నారు.ఈ కేసులను ఎత్తివేయాలని దర్గా పవిత్రంగా కాపాడాలని, అక్రమంగా నిర్మించిన గదిని తొలగించాలని, అప్పటివరకు మా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. మేము చేస్తున్న న్యాయమైన పోరాటానికి అన్ని రాజకీయ పక్షాలు యువకులు గ్రామ ఉన్నతన కాంక్షించే పెద్దలు సహకరించాలని కోరారు. మీరు మౌనంగా ఉంటే అక్రమాలు చేసిన వారికి సహకరించినట్లుగా ఉంటుంది. దర్గా హిందూ ముస్లిం లందరికీ పవిత్రమైనదే మన గ్రామంలో ఆంబోతు చనిపోతే గ్రామానికి హరిష్టం జరుగుతుందని



గ్రామపంచాయతీలో సమావేశమైన పెద్దలు మరి దర్గా అపవిత్రమైతే గ్రామానికి అరిష్టం జరగదా మరి గ్రామ పెద్దలు ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారని వారు ప్రశ్నించారు. వారి స్పందన కూడా తెలియజేయాలని కోరారు. ఈ ధర్నాకు సంఘీభావం తెలిపిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు చింతకాని మండల ఇన్చార్జి కోలేటి నాగేశ్వరావు మాట్లాడుతూ మీరు చేస్తున్న పోరాటం న్యాయమైనదని గ్రామం కోసం చేస్తున్నానని అందుకు మా పూర్తి మద్దతు ఉంటుందని చెప్పినారు. గ్రామపంచాయతీ కార్యదర్శి తక్షణమే స్పందించి మురికి కాల్వ పై నిర్మించిన గదిని తొలగించాలని తద్వారా ఆ ప్రాంతం ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందికి కలగకుండా చూడాలని కోరారు. న్యాయం కోసం పోరాడుతున్న మీపై నిర్బంధం ప్రయోగించడం అక్రమ కేసులు ప్రయోగించడం సరైంది కాదు అన్నారు. గత మూడు సంవత్సరాలుగా వీరిని భాషా తన పలుకుబడిన ఉపయోగించుకొని అనేక ఇబ్బందులు గురిచేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది అన్నారు. భాష అనే వ్యక్తి సీసీ రోడ్డు నాక్రమించుకొనటమే కాకుండా అనేక అక్రమ అనైతిక విషయాలకు పాల్పడినట్టు మా దృష్టికి వచ్చిందన్నారు వాటన్నిటిపై పోలీసులు రెవిన్యూ అధికారులు మండల అభివృద్ధి అధికారులు గ్రామపంచాయతీ అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి బలహీనులకు న్యాయం చేయాలని కోరారు. చైతన్యవంతమైన నాగులవంచ యువకులు అణిచివేయబడుతున్న రోజు వ్యవసాయ కూలీలైన హుస్సేన్బికి వారి కుటుంబానికి మద్దతు తెలియజేయాలని కోరినారు. ఈ సమస్యను మా పార్టీ డివిజన్ జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకువచ్చి మీకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చినారు. షేక్ భాషా సాహెబ్ బాధితు లు షేక్ సొందు సాహెబ్ షేక్ హుస్సేన్ బి షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో మానవ హక్కులు చట్టాలపై శిక్షణ కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా హాజరైన వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్

వైరా, సెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి ): స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల వ్యవసాయ మార్కెట్ ఎదురుగా హ్యూమన్ రైట్స్ సొసైటీ కార్యాలయం నందు గురువారం మానవ హక్కులు - చట్టాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు హాజరై మాట్లాడుతూ ప్రస్తుత చట్టాలలో కొన్ని మార్పులు చేర్పులు జరిగాయని వాటికి అనుగుణంగా ప్రతి ఒక్కరు చట్టాలకు లోబడి ప్రతి ఒక్కరూ పనిచేయాలని, గ్రామాల్లో ఉన్న ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులకు సూచించారు.వివిధ మండలాల నుండి వచ్చిన నూతన సభ్యులకు వారి చేతుల మీదుగా ఐడి కార్డ్స్ అందజేశారు.అనంతరం హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ, బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం,హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కో ఆర్డినేటర్, బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు ఆదూరి మణి,రాష్ట్ర కన్వీనర్, లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేంద్ర నాథ్,హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మోదుగు వినోద్ కుమార్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఐలూరి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర




కోశాధికారి కువ్వారపు విజయరావు,జిల్లా అధ్యక్షురాలు కరిశ రమణ, ఖమ్మం టౌన్ అధ్యక్షురాలు బొల్లెపోగు ప్రేమ కుమారి,ఖమ్మం రూరల్ అధ్యక్షులు మాగం వెంకటేశ్వర్లు,వైరా మండల అధ్యక్షురాలు బుడిగ సునీత,ఉపాధ్యక్షులు ఇనపనూరి నాగార్జున్, కోశాధికారి ఇనపనూరి వెంకటేశ్వర్లు,కొణిజర్ల మండల అధ్యక్షులు కొమ్ము భద్రయ్య, కొణిజర్ల మండల సెక్రెటరీ గొల్లమందల నాగేశ్వరరావు, బోనకల్ మండల అధ్యక్షులు తాళ్లూరు కిరణ్,ఎర్రుపాలెం మండల అధ్యక్షులు నంద్రు కోటేశ్వరరావు,హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తల్లాడ మండల అధ్యక్షురాలు గంజాయి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నేతల నిర్లక్ష్యం వాహనదారులకు ప్రాణ సంకటం



చింతకాని, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి: నేతల నిర్లక్ష్యం అధికారులు పట్టించుకో పోవటంతో ఖమ్మం బోనకల్ రహదారి లో ప్రయాణం చేయాలంటే ప్రాణ శాఖగా మారింది. ఏమాత్రం చిన్న వర్షం వచ్చిన భారీ గుంటలను కనపడక పోవడంతో అనేకమంది ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు అంగ వికలాంగులుగా మారిన సంఘటనలు అనేక ఉన్నాయి. నిత్యం వేలాది వాహనాలు ఖమ్మం బోనకల్ జగ్గయ్యపేట విజయవాడ ప్రాంతాలకు ఇదే ప్రధాన రహదారి గత కొన్ని మరమ్మతులు పూర్తి స్థాయిలో చేపట్టక పోవడంతో ఈ ప్రాంతం మొత్తం ప్రమాదాలకు నిలయంగా మారింది. గురువారం ఒక లారీ మార్గ మధ్యలో గుంటల్లో ఇరుక్కు పోవడంతో ప్రజలు గంటల తరబడి అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఈ ప్రాంతంలో ఉన్న అనేక మంది విద్యార్థులు బస్సులు వెళ్లకపోవడంతో పెరుతిరిగి ఇంటికి వచ్చే పరిస్థితి నెలకొంది బస్సుల్లో కారులో ప్రయాణించే వేలాదిమంది నానా ఇబ్బందులకు గురయ్యారు. అనుకోకుండా కొన్ని గంటలపాటు ఇక్కడ వాహనం నిలిచిపోవడంతో కనీసం తాగడానికి మంచి ఇల్లు కూడా దొరక్క ప్రయాణికులు ఇబ్బందులు గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్ట్ సమ్మయ్య కుటుంబానికి ఐజెయు నేతల పరామర్శా

## సమ్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



ఖమ్మం, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి: గుండె పోటుతో ఇటీవల మృతి చెందిన వార్త స్టాఫ్ రిపోర్టర్ అబ్బుగోని సమ్మయ్య కుటుంబ సభ్యులను టి యు డబ్ల్యు జే (ఐ జే యు )నాయకులు గురువారం పరామ ర్శిం చారు. ఈ సంద ర్భం గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ మాట్లాడుతూ పాత్రికేయుడుగా సమ్మయ్య సేవలు చిరస్మరణీయమని అన్నారు మొదటినుంచి ఒకే సంస్థలో పని చేస్తూ ఆ సంస్థ అభిమానాన్ని చూరగోన్నారని ఆయన ప్రశంసిం చారు. ఖమ్మం ముస్తఫా నగర్ లోని సమ్మయ్య ఇంట్లో కుటుంబ సభ్యులను కలిసి యూనియన్ తరపున రూ .13500 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కోశాధికారి జనతా శివ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ , టి యు డబ్ల్యు జే ఐజేయు నగర కమిటీ కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, నాయకులు జనార్ధనాచారి ,ఏలూరు వేణుగోపాల్ ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ లిస్ట్ సవరణకై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



## కూసుమంచి మండల ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి

కూసుమంచి సెప్టెంబర్19 ప్రజా జ్యోతి : నూతనంగా రూపొందించిన గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాకు రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులకు సహకారం అందించాలని కూసుమంచి మండల ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నూతన గ్రామీణ ఓటర్ల జాబితా విడుదలపై వివిధ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి గురువారం సమావేశం నిర్వహించారు. రాజకీయా పార్టీల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, దీని ప్రకారంగా ఈ నెల 13న వార్డులవారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించామన్నారు. ఇందులో అభ్యంతరాలు,కొత్త ఓటర్ల నమోదు దరఖాస్తులను ఈ నెల 21 లోపు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు లిఖితపూర్వకంగా సమర్పించాలని,26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి 28న తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు.ఒక కుటుంబంలో ఉన్న సభ్యులందరికి ఒకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈసమావేశంలో ఎం పి ఓ. రామచంద్ర రావు,అన్ని పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# శాపంగా మారిన జాప్యం

### పంటలు ఎండుతున్నాయి... సాగునీటిని విడుదల చేయండి

### ఎండుతున్న పంటలను పరిశీలించిన రైతు సంఘం సిపిఐ బాధ్యులు



కొనిజర్ల, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి: అధికారులు గండ్ల పూడ్చి వేతలో చేసిన జాప్యం కారణంగా పంటలు ఎండిపోతున్నాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. గండిపడి 20 రోజులు కావస్తున్నా పూడ్చడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ రైతు సంఘం నాయకులతో కలిసి గురువారం చింతకాని, కొణిజర్ల మండలాల్లో ఎండుతున్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చి సాగునీటిని అందిస్తామని ప్రకటించి రెండు వారాలు గడిచినా నీటిని విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. యంత్రాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ గండ్లు పూడ్చడానికి ఇంత సమయం తీసుకోవడం చూస్తుంటే రైతుల పట్ల, వ్యవసాయ రంగం పట్ల ఉన్న నిర్లక్ష్యం అవగతమవుతుందని హేమంతరావు తెలిపారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని వరదలకు తీవ్ర నష్టం వాటిల్లిందని హేమంతరావు తెలిపారు. మాగాణి భూముల్లో భారీ వర్షాలకు పెద్ద ఎత్తున గండ్లు పడ్డాయని మళ్లీ -వర్షం వస్తుందన్న ఆలోచనతో రైతులు మాగాణి భూముల్లో గండ్లు పూడ్చకపోవడంతో ఇప్పుడు సాగునీరు లేక పైర్లు ఎండుతున్నాయని -ఆయన తెలిపారు. ఇప్పటికే నది పరివాహక ప్రాంతాల్లో భూములకు తీవ్ర నష్టం వాటిల్లిందని అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు మెరక భూముల్లో సైతం పైర్లు ఎండిపోతున్నాయని ఆయన తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చి సాగునీటిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకట్రెండు రోజుల్లో సాగునీటిని వదలని పక్షంలో సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ కార్యాలయాన్ని, కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రైతుల పక్షాన ఆందోళనలను ఉధృతం చేస్తామని హేమంతరావు హెచ్చరించారు. వరదల కారణంగా నష్టపోయిన భూములకు ఇచ్చే పరిహారంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన కోరారు. కనిష్టంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25వేలు ఇవ్వాలని, నది పరివాహక ప్రాంతాల్లో సాగుకు పనికి రాకుండాపోయిన భూములకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టం ఆధారంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని చోట్ల పంటలు పూర్తిగా నీటిలో మునిగి దెబ్బతిన్నాయని మిర్చి, వరి, ఇతర పంటలు తిరిగి సాగు చేసుకునే రైతులకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా ఇవ్వాలని హేమంతరావు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటరామాంజనేయులు, నాయకులు మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది మంది విద్యార్థులకు చలనాన్ని, కదనాన్ని అందించిన సంస్థనే పిడిఎస్ యూ











## దొబ్బల,శిరీష మాజీ పిడిఎస్ యూ జిల్లా నాయకులు.

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:విద్యార్థుల పోరు పతాక, సమాజ చైతన్య దీపిక, సమరశీల పోరాటవేదిక, అవినీతిపై, ఆశ్రిత పక్షపాతంపై ఆగ్రహించిన జ్వాల- సమస్యలతో రణం చేసి తెలుగునాట త్యాగమయపు, విప్లవబాటను విద్యార్థులకు చూపిన దిక్సూచే పీడీఎస్ యూ నాలుగక్షరాల పేరు కానీ, కోట్లాది మంది విద్యార్థులకు చలనాన్ని, కదనాన్ని అందించిన సంస్థనే పిడిఎస్ యూ అని స్థానిక సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పి డి ఎస్ యూ 50వ సంతాల స్వర్ణోత్సవ సభలో ముఖ్యవక్తగా పాల్గొని మాజీ పిడిఎస్ యూ పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొబ్బల శిరీష ,పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా దొబ్బల శిరీష, పిడిఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు పాల్గొని మాట్లాడుతూ.. శాస్త్రీయ విద్యే సాధనగా, విద్యార్థి హక్కులకై, విద్యారంగ సమస్యలపై 30 ఎళ్ళగా సమరశిల పోరాటాలు నిర్వహించింది. ధనికులకైనా, పేదలకైనా ఒకే విద్యా విధానం ఉండేందుకు కామన్ స్కూల్ విధానం అమలుకై ఉద్యమిస్తున్నది. విద్యార్థుల స్కాలర్షిప్స్, మెస్ ఛార్జీలు ధరల కనుగుణంగా పెంచాలని ఉద్యమించిందాన్నారు.విదేశీ యూనివర్సిటీల బిల్లును వ్యతిరేకిస్తూ స్వదేశీ యూనివర్సిటీల ఐలోపేతంబై గళమెత్తింది. ప్రతి జిల్లాకు ఒక యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని పోరాడుతుంది. (ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడిని నియంత్రించేందుకు "ఫీజుల నియంత్రణ చట్టం" చేయాలని పోరాటం చేస్తున్నది. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ, విద్యారంగానికి 30% నిధులు కేటాయింపుకై నిత్యం పోరాటం చేస్తున్నది. విద్యా సంస్థలలో ఖాళీలు భర్తీ చేసి, నాణ్యమైన విద్యను అందించాలని, పోరాడుతున్నదినిఇలాంటి పరిస్థితిలో 50 ఏండ్ల మహాప్రస్థానాన్ని సంస్థలో సమీక్షించుకోవాలని సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రం గా జరిగే సభకు విద్యార్థులు, ప్రగతిశీల వదులు రావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో పిడిఎస్ యూ జిల్లా నాయకులు వినయ్, శ్రీను, హితేష్, వంశీ, యశ్వంత్, వెంకటేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రా అభివృద్ధికి సహకరించండి






-మొదటిపేజీ తరువాయి

ప్రోత్సహిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆయిల్ పామ్ మీద ఇంపోర్ట్ డ్యూటీ విధిస్తేనే ఆ పంట సాగు చేసే రైతులకు ప్రయోజనం ఉంటుందని చెప్పారు. దిగుమతులను తగ్గించి దేశీయంగా ఉత్పత్తిని ప్రోత్సహిస్తే పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్యం తగ్గించవచ్చని అన్నారు.ఆ కోవలోనే ఆయిల్ పామ్ కు కు కేంద్రం కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు.అలాగే ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేటలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేయాలని కూడా ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రికి తుమ్మల నాగేశ్వరరావు విన్నవించారు.అంతే కాకుండా ఇటీవలి ఖమ్మం జిల్లా వరదల గురించి శివరాజ్ సింగ్ చౌహాన్ తో చర్చించారు,జరిగి నష్టాన్ని కేంద్రమంత్రి కళ్ళారా చూసిన నేపథ్యంలో తగిన మొత్తంలో కేంద్రం నుంచి సహాయం అందజేయాలని కోరారు. అందుకు కేంద్రమంత్రి స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నష్టంపై నివేదిక రాగానే త్వరగా సహాయం అందిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఆయన కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ ను కలిసి, తెలంగాణ లో ఎక్కువగా పండే పంటలకు రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చెయ్యాలని కోరారు. అదే విధంగా ఆయన తన ఢిల్లీ పర్యటనలో భాగంగా , ఢిల్లీ లోని భారత మండపంలో జరుగుతున్న ప్రపంచ ఆహార సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో భాగంగా లులు గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ,మోనిన్ ఇండియా ఎండీ జెర్మైన్ అరౌద్,బిఎల్ అగ్రో ఎండీ నవనీత్ రవికర్ లతో పాటు పలు ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యి తెలంగాణ రాష్ట్రంలో లభ్యమయ్యే అవకాశాలను వివరించి, ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించడానికి రాష్ట్రానికి రావాలని వారికి ఆహ్వానించారు.అదే విధంగా సదస్సులో భాగంగా భారత్ మండపంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్ను సందర్శించి రాష్ట్రానికి చెందిన పలు స్టాల్ లను పరిశీలించారు.

చివరగా ఆయన న్యూఢిల్లీలోని లీలా ప్యాలస్ హోటల్లో డెలాయిట్ ఇండియా నిర్వహించిన గ్రోత్ విత్ ఇంపాక్ట్ - గవర్నమెంట్ సమ్మిట్ లో పాల్గొని లీడర్స్ టాక్ సెషన్లో భాగంగా "వికసిత్ తెలంగాణ" అంశంపై ప్రసంగించారు.

## రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు

# అవసరమైన పరికరాలు సిద్ధం

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కంటి శస్త్ర చికిత్స సేవా విభాగాన్ని త్వరితగతిన ప్రారంభించాలి**

**డెంటల్ ఫీలింగ్ సేవలు ప్రారంభించడం ప్రశంసనీయం**

**జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్ నాలుగు లక్షల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన వైద్య పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ పరికరాలను వినియోగించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో నూతనంగా నిర్మాణం అవుతున్న కంటి శస్త్ర చికిత్స విభాగాన్ని కలెక్టర్ పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేసి కంటే శస్త్ర



చికిత్స విభాగాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కంటి చికిత్స విభాగంలో కలెక్టర్ ఏడు లక్షల రూపాయలు ఖర్చు చేసి అవసరమైన పరికరాల కొనుగోలు చేశారు. జిల్లా ఆస్పత్రిలోని డెంటల్ ఓపి పరిశీలించిన కలెక్టర్ డెంటల్ విభాగంలో రెండు లక్షలతో కొనుగోలు చేసిన పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. డెంటల్ ఫీలింగ్ సేవలు ప్రారంభించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యులను ప్రశంసించారు. ఆస్పత్రి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చిత్తశుద్ధితో పని చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు డెంటల్ కంటి శస్త్ర చికిత్స డాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.